# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*

******************************************************************************



******************************************************************************

పద్మశ్రీ ఈమని శంకరశాస్త్రి వీణ : P.7. ✱ మృదంగ కళాప్రపూర్ణ ఎల్లా వెంకటేశ్వరరావు ✱ **రుధిరోద్గారి దీపావళి శుభాకాంక్షలతో** ✱ 'రజని' రచనలు Pages 5,8,9,15,16,17

******************************************************************************


TFAS
C/O Dr. R.K. JONNADA
77 HILLCREST DRIVE
MORRISTOWN, N.J. 07960


FIRST CLASS

TO:

NOVEMBER 1984

# తెలుగుజ్యోతి

తెలుగు కళా సమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

**TELUGU JYOTHI**

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*

సంపుటి: 1 **నవంబరు '84** సంచిక: 11



**Board of Trustees**
**1984 - 1986**

*President*
Dr. Rama K. Jonnada
(201) 267-1764

*Vice President*
Mrs. Bharathi Kondisetti
(201) 328-0759

*Secretary*
Mr. Rammohan Ammanamanchi
(201) 251-8326

*Treasurer*
Dr. Muralikrishna Akkapeddi
(201) 267-7424

**Committee Chairpersons**

*Cultural*
Mrs. Vijaya Chalikonda
(201) 873-2420

*Educational*
Mr. Sankara Rao Polepalli
(201) 445-3279

*Literary*
Dr. K.V. Rao
(212) 886-4647

*Philanthrophic*
Dr. Raja Rao Bandaru
(201) 251-3945

*Social*
Mrs. Jagadamba Bangaru
(201) 780-2292



సంపాదకుడు: డా. కిడాంబి రఘునాథ్
EDITOR: DR. KIDAMBI RAGHUNATHAN.
1, WOOD LAKE DRIVE, PISCATAWAY, NJ 08854.
(201) 463-0876


ఈ సంచికలో కొన్ని కథలు, కార్టూనులు, జోకులు ఆంధ్రజ్యోతి సంపాదకులు శ్రీ పురాణం సుబ్రహ్మణ్య శర్మగారు పంపినారు. వారికి, ఆంధ్రజ్యోతి కార్యవర్గమునకు కృతజ్ఞతలను తెలుపుకొంటున్నాము. కి.ర.

ముఖ చిత్రం: "దీపవెలుగులు"-
చిత్రకారుడు: శ్రీ కృష్ణ వేమూరి
పిస్కాటవే, న్యూజెర్సీ
"DEEPA VELUGULU"-
By: SRI KRISHNA VEMURI
PISCATAWAY, NJ.


## The Telugu Fine Arts Society, Inc.
(A Not for Profit Corporation)
77 Hillcrest Avenue, Morristown, N.J. 07960

తెలుగు కళా సమితి


## మా మాట

సభ్యులకు, మిత్రులకు దీపావళి శుభాకాంక్షలు. పది నెలల క్రితం ప్రారంభించిన మన సమితి పేరుకు తగ్గ విధంగా తెలుగు కళలను, తెలుగు సాహిత్యమును మనకు, మన ముందు తరముల వారికి వ్యాపింప చేయడానికి తగిన కృషి సలుపుతున్నది. ధారావాహికంగా వెలువడుతున్న యీ 'తెలుగు జ్యోతి', సాంస్కృతిక కార్యక్రమములు ఈ వ్యాప్తికి దోహదమొనరిస్తున్నాయి. ఈ దీపావళి శుభ సమయములో కవిపుంగవులు, గేయకర్తలు కళాప్రపూర్ణ శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారు మనమధ్యకు రావడం ముదావహకరమయిన విషయము. ఇలాగే ముందు ముందు కూడా తెలుగు సాహిత్యవేత్తలను, కళాకారులను మన మధ్యకు రప్పించడానికి ప్రయత్నము చేద్దాము. మన యువజన విభాగము ఎంతో ఉత్సాహముతో పని చేయుచున్నది. వారికి మన చేయూతనివ్వడం మన విధి. మన యీ కళాసమితి ఉద్దేశాలను పదిమందికి తెలియజెప్పి, వారి సలహాలను తీసుకుని యీ సమితి అభివృద్ధికి మీరందరూ తోడ్పడగలరని భావిస్తున్నాను. ఆశిస్తున్నాను. మీ నిశితమైన అభిప్రాయములను తెలియజేస్తే, వాటిని ఆచరణలో పెట్టుటకు ప్రయత్నిస్తాము.

కృతజ్ఞతలతో:

రామకృష్ణ జొన్నాడ (KR)

---

తెలుగు కళా సమితి, BERGEN COUNTY MUSIC LOVERS తో కలిసి జనవరి 5, 1985 న శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవములను జరుపుతున్నది. ఈ కార్యక్రమములో పాల్గొన దలచినవారు శ్రీ పోలేపల్లి శంకర్రావు (201) 445-3279, గారిని సంప్రదించండి. పూర్తి వివరములు డిసెంబరు సంచికలో ప్రకటిస్తాము.

---

ఈ సంచికను కూర్పు చేస్తుండగా మన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కొందరు దుండగుల చేతిలో దారుణముగా హత్యగావించబడిన విషయము (అక్టోబరు 31, 1984) తెలిసినది. గత ౨౦ సంవత్సరములుగా మన దేశ పురోగవృద్ధికి పాటుబడి, అసువులు బాసిన శ్రీమతి ఇందిరా గాంధి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ముందు ముందు యిటువంటి కిరాతక సంఘటనలు సంభవించకుండా తగు ప్రయత్నములు చేయగలమనే ఆశిద్దాం. ప్రపంచము నలుమూలలా విధ్వంసకర శక్తులు ప్రబలుతున్న నవీన కాలంలో, వాటి ప్రభావం మన మీదా, మన పిల్లల మీదా ప్రసరించకుండా జాగరూకత వహించాలి. కుల, మత, భాష పేరు మీద జరుగుతున్న యీ దహన కాండను ఆదిలోనే అరికట్టాలి. మానవ శ్రేయస్సు, మమత, మనుగడ మన పురోగమనానికి ముఖ్యము. సమతా భావము, సహృదయత సహనము మన జాతికి ప్రతీకలు. వీటిని మన ముందు తరముల వారికి బోధించి, ఆచరణలో పెట్టడం మన విధ్యుక్త ధర్మము.

— కిడాంబి రఘునాథ్ —

"పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే."

— గీత

## ప్రవాసి తెలుగులకు ప్రబోధగీతం

డాక్టర్ బాలాంత్రపు రజనీకాంతరావు
హైదరాబాదు, ఇండియా

ఎక్కడెక్కడెక్కడున్న తెలుగుసోదరా
ఒక్క తెలుగుపాట గొంతులెన్నొ కలియ పాడరా ॥ఎక్క॥

ధిక్కరించి నిరంకుశత దేశహద్దుల దాటి
దిక్కులెల్ల పెక్కుటిల్ల శకారంభము చాటి ①
జాతి ఆంధ్రత్వము ధాటి, భరతధాత్రి కోటగట్టి
తెలుగు ప్రతిష్ఠ నెలకొల్పితి భళి భళి సెభాసురా ॥ఎక్క॥

ముత్తాత విశ్వామిత్రు డాపస్తంబుడెవరి తాత
సిద్ధ నాగార్జునుడెవరి జ్ఞానదాతరా, ②
కడలి అంచులధిగమించి జ్ఞాన సంపదలను పంచి
ఎవరి నౌకలు వాణిజ్యసిరుల మించెరా ॥ఎక్క॥

వివిధ దేశనివాసాల వెలుగు తెలుగు యువత ఘనత
విశ్వకళాసదస్సులకు వెలుగు తెలుగురా
ఖండాంతర వాద్యముల మ్రోగు తెలుగు రాగ ఝుంఝు
దేశాంతర కంఠాల తెల్గు పాట తేటరా ॥ఎక్క॥

THIS SONG WAS COMPOSED IN AUGUST 1984 BY 'RAJANI' AND WAS INCLUDED IN HIS CONCERT AT BIRMINGHAM, ENGLAND - WHERE THE AUDIENCE ALSO PARTICIPATED.

1 & 2 According to AITAREYA BRAHMANAM, a post vedic scriptural treatise, the ANDHRAS had to migrate away from the borders of ARYAVARTA (i.e.beyond the VINDHYAS) due to their difference of opinion with their patriarch SAGE VISWAMITRA, where they constructed fortresses and established the early ANDHRA EMPIRE. (C.F. Pliny). Many BUDDHIST monks of ANDHRA under the instructions of NAGARJUNA went to foreign countries in Far East - EAST INDIES, CAMBODIA, CHINA & JAPAN, BURMA AND CEYLON- and spread the message of BUDDHA. GAUTAMIPUTRA YAGNASRI'S coins desplayed ships which carried merchandise to foreign countries overseas. ... Rajani ...

---

ఏనాటి కవిరాజు హృదయ వేదన ఫలము
వేయి గొంతులు కలిసి విశ్వమంతా మ్రోగు ॥ఏనాటి॥
ఏటికి నీ వేణి ఎన్ని పూవుల పూత
ఏటికి నీ వీణ ఎన్ని పాటల మ్రోత ॥ఏనాటి॥
చైత్ర మధుయామినీ చంద్రికా హృదయాన
ఏ వలపు రగులునో ఈ పూల నీ మ్రోల ॥ఏనాటి॥
వేలయుగముల నాటి ప్రేమ వేదన రేగి
ఈ యెడద జేర్చుకుని ఎగసి రావో ॥ఏనాటి॥

— ఇంద్రగంటి రచన:

సేకరణ: శ్రీమతి రాణి రంబ
ఫ్లషింగ్, న్యూయార్క్.


**SAVE TAXES**

CONSULT

**DAMA VENKAIAH**

FOR

- Tax Planning
- Accounting Services
- Tax Preparation
- Audit Representation
- IRA/KEOGH Plans
- Personal Financial Planning
- Deferred Annuities
- Tax Advantaged Investments
- Income Splitting Devices
- Estate Tax Planning

**FINANCIAL SERVICES**

**(212) 359-7384**

**(212) 762-7173**

01948 1284



HOME VIEWING HAPPINESS FROM

hvi

Home Video (India) Pvt. Ltd.

FOR BEST QUALITY ORIGINAL

VIDEO CASSETTES

OF HINDI & REGIONAL FILMS

Sole Distributors for
North America:
N. SETHIA (N.Y.), INC.
310 Madison Av. Suite 704
New York, NY 10017.
(212) 557-1114/1115

01895 1284

# K A M A L A  E N T E R P R I S E S

(Indian Groceries, Video Rentals & Jewelry)

251 FRENCH STREET (Near CHICKS INN)

**NEW BRUNSWICK, NJ 08901**

**GRAND OPENING IN NOVEMBER, 1984**

* One Stop Shopping For All Your Daily Grocery Needs
* One Dollar Charge Per Day For Any Movie
* One Of A Kind Jewelry To Satisfy Your Taste

**YOUR SATISFACTION IS OUR PRIME CONCERN**

* Opening Day Sale of Jewelry & Groceries
* Latest Video Movies In Hindi And All The South Indian Languages
* Telugu & Hindi Records And Telugu Books For Rental
* Red Carpet Service
* Well Known PRIYA Pickles
* Quality Jewelry
* Indian Sweets & Munchies

$$$$$$$$$$$$$$$$$$
**COMPETITIVE PRICES**
$$$$$$$$$$$$$$$$$$

*****************
**COURTEOUS SERVICE**
*****************

++++++++++++++++
**QUALITY SUPPLIES**
++++++++++++++++




Close to Middlesex and St. Peter's Hospitals, New Brunswick Rail Road Station North Brunswick, Somerset.

####################
**HOURS OF OPERATION**

**Mon - Fri. 4pm - 8pm**
**Sat, Sun & Holidays 11am - 8pm**
####################

**OPENING DAY SALE**

######################
**FOR FURTHER INFORMATION**

**CALL: MR. Y.S. MURTHY**

**(201) 246-8262**
######################

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this section, every month 20 interesting and trivial questions will be asked and answers provided elsewhere in this issue. Let's see how many you can answer correctly and with details.

1. Which city has the cheapest public transportation system ?
2. Which city is called the first city of the 21st century and why ?
3. What is the exact meaning of the word 'Astronaut'?
4. Who published (and wrote) the first dictionary in English ?
5. A very important event took place on 5.24.1626. What is that ?
6. Which country produced metal coins first time as monetary exchange ?
7. Which country produced paper currency for the first time ?
8. 'Gone with the Wind'is the name of a very famous novel. What was the original title of the novel ?
9. USA dropped 2 Atom Bombs on Japan in 1945 to force Japan to surrender. How was it transported from USA ?
10. When did the first Kentucky Derby take place and who won ?
11. Who are the 5 Indians who won Nobel Prizes ?
12. Where is the world's largest "flying boat" located now ?
13. What is the size of the smallest ridable cycle ?
14. What is the longest train ever run on any track ?
15. "Good to the last drop". who said that first ?
16. "New York World's Fair 1939" is the name of an airplane. Whose is it and what record did it set up ?
17. Can you guess the population of New York city in 1911 ?
18. Who sponsored the first television commercial and when ?
19. Which British king was the last 'Emperor of India' ?
20. Which American President lived longest (so far) ?

Answers on page ...18,19


# DOCTORS & DENTISTS

ALWAYS WANTED TO OWN A COMPUTER TO MANAGE YOUR PRACTICE!

OUR MEDIPAX IS THE ANSWER, AT AN AFFORDABLE PRICE TO DO

* PATIENT BILLING, INSURANCE CLAIMS & CROSS-BILLING
* DAILY, MONTHLY & YEAR-TO-DATE FINANCIAL REPORTS
* STATISTICAL REPORTS BY PROCEDURES & DIAGNOSTICS
* AGING OF PATIENT BALANCES & A LOT LOT LOT MORE!!!

AT THE TOUCH OF A FINGER AND IS AS EASY AS "ABC" TO USE.

OR CUSTOMIZE MEDIPAX TO SUIT YOUR PRACTICE & SPECIALITY

WE GUARANTEE ON SITE SERVICE FOR OUR SOFTWARE.

MEDIPAX SOFTWARE RUNS ON THE POPULAR IBM MICRO COMPUTERS

FOR A FREE DEMONSTRATION AT YOUR PREMISES

CALL

201-287-3163 201-561-5491 201-787-6318

# MICROPAX INC.,

101 RODAK CIRCLE, EDISON, NJ 08817

03845 0285

# కళ్ళు లేని న్యాయం

......................—పులిగడ్డ విశ్వనాథరావు

సాయంకాలం ఆరున్నర అవుతోంది. రామయ్యగారి బంగళా చేరుకుని జానకి రోజులా కాల్ బెల్ నొక్కింది. ఎవరూ తలుపుతీసే అలికిడి కాలేదు. వీధి తలుపు తోయగా తెరుచుకుంది. ఎవరూ కనబడలేదు పిల్లల అలజడి కూడా లేదు.

పిల్లల గదిలోకి వెళ్ళింది లోన ఎవరూ లేరు. డ్రాయింగు రూమ్‌లో లైటు వెలుగుతోంది. డ్రాయింగ్ రూమ్‌లోకి వెళ్ళాలో, లేదో ఆలోచించింది వెళ్ళకపోతే లాభం లేదు. మరి పిల్లలు ఉన్నదీ, లేనిదీ ఎలా తెలుస్తుంది?

డ్రాయింగ్ రూమ్‌లో దైవాన్ మీద చేరగిలబడి రామయ్యగారు ఏదో పత్రిక చదువుకుంటున్నారు. నలభై ఏళ్ళు వుంటాయి. ఎత్తుగా, హుందాగా వున్నారు.

జానకిని చూసి, "వచ్చావా?" అని పలకరించారు.

"సీనూ, బేబీ ఇంట్లో లేరా?" అని తడబడుతూ అడిగింది జానకి. సీత రామయ్యగారితో అట్టే మాట్లాడి ఎరుగదు. వయస్సులో, ఆర్థిక స్థితిలో, సాంఘిక హోదాలో పెద్దవాడు-కాబట్టి జానకి ఆయనకు దూరంగా ఉండేది. ఆయన పిల్లలు సీత, బేబికి ట్యూషను చెప్పి తన మానాన తాను వెళ్ళిపోయేది. అవసరమయితే ఆయన భార్య భారతిగారితో మాట్లాడేది.

"లేరు సీతా, మా ఆవిడా, పిల్లలూ మా ఆవిడ అమ్మగారి ఇంటికి వెళ్లారు. రేపు వచ్చేస్తారులే ఎలాగూ వచ్చావు కాబట్టి కూర్చో."

"లేదండీ. వెళతాను"

"అంత జంకుతావేం? నేనేమైనా నిన్ను మింగేస్తానా? ఎలాగూ వచ్చావు. కాస్త కాఫీ తీసుకుని వెళుదువుగాని"

అంత పెద్దమనిషి అలా అంటే ఎలాగని ఎంత మొహమాటపడుతున్నా కుర్చీలో కూర్చుంది.

ఫ్లాస్కులోంచి రెండు గ్లాసుల్లో కాఫీ పోసి ఒక గ్లాసు ఆమెకు ఇచ్చి తను రెండవ గ్లాసు తీసుకున్నాడు

"మీ అన్నయ్యా, మీ నాన్న ఎలా ఉన్నారు?"

బాగున్నారండీ."

"సరే. మీ నాన్న పాపం జబ్బుపడ్డప్పటి నుంచి ఏమీ సంపాదించలేకపోయాడట. మీ అన్నయ్య కూడా ఏమీ చెయ్యక, చెడ్డ తిరుగుళ్ళు తిరుగుతాడట. నిజమేనా,"

నిజమన్నట్టు సీత సిగ్గుపడుతూ మౌనం దాల్చింది. కొద్ది క్షణాల తర్వాత, "వాడు ప్రస్తుతం ఆస్పత్రిలో ఉన్నాడండి. ఏదో జట్టులో కాలు విరిగింది."

"సరే మీ కుటుంబ భారమంతా నీ మీద పడిందన్నమాట. ఎన్ని ట్యూషన్లు చేస్తున్నావేమిటి?"

"నాలుగు, సర్" అంది సంకోచంగా.

"రెండు వందల వరకు వస్తాయా?"

"వస్తాయండి."

"మీ అమ్మ పోయిందటగా. ఇంకా అన్నదమ్ములు, అక్క చెల్లెళ్ళు ఎంతమంది ఉన్నారు?"

"ఒక తమ్ముడు, ఇద్దరు చెల్లెళ్ళు.చదువుకుంటున్నారు."

"ఈ రెండు వందల రూపాయలూ అందరికీ సరిపోతాయా?" అని జవాబు కోసం ఎదురు చూడకుండా రామయ్యగారు డ్రాయింగ్‌రూమ్ బైటకు వెళ్ళి లోనించి గడియపెట్టి వచ్చారు.

తిరిగివచ్చి జానకి వద్ద నిల్చుని, "చూడు, జానకీ! నీకు సాయం చేయాలని వుంది నాకు, ఐతే.." అంటూ ఆమె భుజం మీద చేయివేశారు.

జానకి చటుక్కున లేచి నిలబడి "నేను వెళ్ళివస్తాను." అంది.

"చూడు జానకీ! నా అవసరం తీర్చావా నీకు ఏ లోటూ రాకుండా చూస్తాను." అని డ్రాయింగు రూమ్ తలుపు కూడా లోనుంచి వేసి గడియపెట్టారు.

జానకి ఇలా జరుగుతుందని ఆశించలేదు. అంత పెద్ద మనిషి ఇంత నీచానికి దిగుతాడని ఎవరు మాత్రం అనుకోగలరు?

జానకి కాళ్ళా వేళ్ళాపడింది. "నేను అలాంటిదాన్ని కాను. దయచేసి వెళ్ళనీయండి" అని ప్రతిమాలింది. కాని ఎలుక ఆర్తనాదాలు చేస్తే పిల్లి వదులుతుందా!

ఏడ్చింది. ప్రతిఘటించింది. పెనుగులాడింది. కాని లాభం లేకపోయింది. రామయ్యగారి ప్లాన్ నిరాటంకంగా సాగిపోయింది.

వెక్కి వెక్కి ఏడుస్తున్న జానకి చేతిలో నూరు రూపాయలు పెట్టి "తీసుకో. ఇలా నీకు ముట్టజెప్తూ వుంటానులే. ఏదీ ఒకసారి నవ్వు" అన్నారు రామయ్యగారు.

జానకి డబ్బు తీసుకోలేదు. డబ్బు అక్కడే విడిచిపెట్టి విషాదంగా ఇంటికి చేరుకుంది జానకి నాన్న తల బాదుకున్నాడు. అతడూ ఏడ్చాడు. ఇదంతా చూసి తెలిసీ తెలియని చెల్లెళ్ళు,తమ్ముడుకూడా ఏడ్చారు. వీళ్ళ ఏడ్పులు విని ఇరుగు పొరుగువాళ్ళు వచ్చి కనుక్కుని సంగతి తెలుసుకొని రాత్రికి రాత్రే పోలీసు స్టేషనులో రిపోర్టు రాయించారు. కేసు నమోదు అయింది. జానకి మెడికల్ పరీక్ష కూడా జరిగింది.

రామయ్యగారు పలుకుబడిగల మనిషి. కాని అంత పెద్ద ఊళ్ళో అతిడి పలుకుబడి ఒక లెఖ్ఖా తాటిని తన్నేవాడుంటే వాడి తల తన్నేవాళ్ళు కోకొల్లలు ఆ వూళ్ళో. జానకి పేటలో కొంతమంది పెద్దమనుషులు జోక్యం చేసుకుని ఆమెకు న్యాయం జరగాలని రాజకీయ వత్తిడి కూడా తీసుకొచ్చారు.

రామయ్యగారు అరెస్టు అయారు. ఆయన మెడికల్ పరీక్ష కూడా జరిగింది. పోలీసులు ఆయన్ను ప్రశ్నించగా ఆయన ఇలా బదులు చెప్పారు. "జానకి తమ్ముడు చికిత్స కోసం మూడువందల రూపాయలు అడిగింది. నేను ఇవ్వనన్నాను. దాంతో నన్ను అపకీర్తిపాలు చేస్తానని బెదిరించి ఈ నాటకం ఆడింది. అసలు నేనేమీ ఎరుగను." అన్నారు. సెషన్సు జడ్జి రామయ్యగార్ని జామీనుపై విడిచిపెట్టారు.

సెషన్స్ జడ్జి కుటుంబరావుగారి కోర్టులో ఆ కేసు నడిచింది. రామయ్యగారు పేరు మోసిన వకీళ్ళను కుదుర్చుకుని కేసును పోరాడారు.

సెషన్స్ జడ్జి ముందు రామయ్యగారు తాను అరెస్టు అయాక పోలీసు స్టేషనులో ఇచ్చిన వాఙ్మూలాన్ని మార్చేశారు. నిజానికి మెడికల్ పరీక్ష, రిపోర్టులు, అప్పటి జానకి పరిస్థితి, ఆయన మొహంపై గాయాలు ఇతర పరిస్థితి సాక్ష్యాధారాలు ఆయన వాఙ్మూలం అబద్ధమని రుజువుచేస్తున్నాయి. అందుకని ఆయన ఈ విధంగా వాఙ్మూలాన్ని సవరించారు. అసలు జానకి అంగీకారంతోనే తాను ఆ నీచపు పనికి ఒడిగట్టాడట తర్వాత ఆమె వెయ్యి రూపాయలు అడిగిందట. తనవద్ద మూడువందలే ఉన్నాయట. దాంతో ఆమె ఈ నాటకం ఆడిందట.

కుటుంబరావుగారు విచారణ జరిపి రామయ్యగారికి సందేహలాభం ఇస్తూ విడిచిపెట్టారు ఆయన రామయ్యగారికి సందేహ లాభం, ఇవ్వడానికి రెండు కారణాలు పేర్కొన్నారు.

ఒకటి—సంఘటన సాయంకాలం జరిగితే దాన్ని రాత్రి పది పదకొండుకు పోలీసు స్టేషనులో రాయించారు. అంత ఆలస్యం ఎందుకైనట్టు? రెండవది- ఈ సంఘటనకు ఎవరూ సాక్షులు లేరు.

ఈ తీర్పు ఇచ్చే ముందు కుటుంబరావుగారికి తాను జానక్కి అన్యాయం చేయడం లేదు కదా అనే సందేహం రాకపోలేదు. ఆ సందేహం మహారాజులా వచ్చింది. మానభంగమయాక ఒక అమ్మాయి మనసు ఎంత కలవరం చెందుతుంది? ఆ అమ్మాయి తల్లిదండ్రులు కూడా ఎంత క్షోభపడతారు? అటువంటి పరిస్థితిలో ఈ విషయాన్ని గుట్టుగాఉంచాలనికూడావారు కోరుకుంటారు కొద్దికాలానికి దీన్ని గుట్టుగా ఉంచడం సాధ్యమూకాదనీ. సాధ్యమూ కాదనీ వారు తెలుసుకుంటారు. గుట్టుగా వుంచితే దౌర్జన్యం జరిపిన నరరూప రాక్షసుడికి ఏ శిక్షా పడదు. ఈ విషయం ఆట్టే కాలం గుట్టుగా కూడా వుండదు. ఈ తర్జనభర్జన వలన ఆలస్యమైతే అవవచ్చు.

రెండవది, ఇటువంటి అత్యాచారం జరిపేముందు ఏ సాక్షులూ లేకుండా నిందితుడు జాగ్రత్తపడతాడు. అందరూ చూస్తూ వింటూ వుండగా ఒక స్త్రీని బలాత్కరించడానికి రామయ్య పిచ్చివాడా? అయితే జానకి రామయ్యగారిని అవమానించడానికి ఈ నాటకం ఆడి వుండవచ్చుగా! పెళ్ళి కాని ఒక అమ్మాయి, మంచి కుటుంబానికి చెందినది. ఈ విధంగా నాటకం ఆడి తన బ్రతుకుని చెరుపుకుంటుందా?

రామయ్యగారు నిర్దోషి అనడానికి ఆయన ఇచ్చిన వాఙ్మూలాలు సందేహం కల్పిస్తున్నాయి. పోలీసు స్టేషనులో ఆయన నేరం ఒప్పుకోలేదు. తర్వాత తన కోర్టులో ఆ నేరం జానకి తోడ్పాటుతో చేసినట్టు చెప్పాడు. రామయ్య దోషి అని కుటుంబరావుగారి మనసు అంటోంది. కాని మన న్యాయ వ్యవస్థ అటువంటిది. దానికి సాక్షులు కావాలి. తాను ఏమి చేయగలడు? చట్టానికి కళ్ళు ఉండవుగా. అందువలన సందేహ లాభం ఇచ్చి రామయ్యగారిని విడిచిపెట్టాడు.

రామయ్యగారి సంతోషానికి మితిలేదు.

ఇది జరిగిన కొన్ని నెలలకు కుటుంబరావుగారి కుటుంబంలో అనుకోని ఒకవిషాద సంఘటన జరిగింది. ఆయన కొడుకు భిలాయిలో ఇంజనీయర్‌గా ఉంటున్నాడు. అతనికి పదహారేళ్ళ అమ్మాయి సుజాత ఉంది. చక్కదనంలో సుజాత తనకు తానే సాటి. కుటుంబరావుగారికి ఆయన భార్యకి సుజాత అంటే ఎంతో ముద్దు నాలుగేళ్ళ క్రితం వరకు ఆమె వాళ్ళవద్దే ఉండేది.

భిలాయిలో సుజాత చదువుకుంటోంది. అక్కడి దుండగుల కళ్ళు ఆమె చక్కదనంపై పడ్డాయి. వాళ్ళు ఆమెను ఒక రోజు స్కూలు నుంచి వస్తూండగా చూసి ఎత్తుకుపోయి బలవంతం చేశారు. ఆమె ఏడుస్తూ ఇంటికి వచ్చింది. పోలీసు రిపోర్టులు, మెడికల్ పరీక్షలు అన్నీ అయాయి. దుండగులు అరెస్టు అయారు. ఆమెపై జరిగిన అత్యాచారం తెలుసుకుని కుటుంబరావుగారి రక్తం కుతకుత ఉడికిపోయింది

ఆ రాత్రి కుటుంబరావుగారికి నిద్ర రాలేదు. దుండగులకు తప్పకుండా శిక్ష పడాలని అని ఆయన కోరుకున్నారు.కాని కోర్టు వాళ్ళకి సందేహ లాభం ఇవ్వవచ్చుగా. న్యాయానికి కళ్ళు ఉండవే. ఆయనకు జానకి కేసు గుర్తుకు వచ్చింది. ఆమె వెక్కి వెక్కి ఏడుస్తూ తనముందు కోర్టులో ప్రశ్నలకు ఇచ్చిన జవాబులూ, ఆమె దయనీయమైన మొహం జ్ఞాపకం వచ్చాయి. న్యాయానికి కళ్ళు లేకపోయినా తాను గుడ్డివాడు కాదు కదా! ఆయన బాధతో మూలిగి వత్తిగిల్లాడు. ★


For your dining pleasure

Visit

INDIA RESTAURANT

VEENA

(212) 672-0100

VEGETARIAN & NON-VEGETARIAN CUISINE

VEENA THALI ...ONLY $4.95

75-14 BROADWAY, ELMHURST

QUEENS, NEW YORK 11373

closed on mondays

(212) 672-0100

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.

IN CO-ORDINATION WITH

ASSOCIATION OF INDIANS AT RUTGERS

Proudly present

A GRAND VEENA MUSIC CONCERT

Padmasri EMANI SANKARA SASTRY
with
Mridanga Kalaprapoorna
SRI YELLA VENKATESWARA RAO

ॐ

సగర్వంగా సమర్పించు
మహత్తర వీణా వాయిద్య కచ్చేరీ
పద్మశ్రీ ఈమని శంకరశాస్త్రి
మృదంగకళాప్రపూర్ణ
శ్రీ ఎల్లా వేంకటేశ్వరరావు

ON DECEMBER 16, 1984 at 3.00 P.M. at FOOD SCIENCES AUDITORIUM, RUTGERS (COOK COLLEGE) UNIVERSITY, NEW BRUNSWICK, NEW JERSEY
Auditorium Phone Nos. (201) 246-9219, 9329, 9084.....

Donation: $8.00 per person; $20.00 per family.
(Checks to be made out to "TANA Cultural Fund"; tax-deductible)
PROGRAM CO-ORDINATED BY DR. D.R.K. MURTHY. FOR FURTHER INFORMATION CALL:
Dr. D.R.K. Murthy, (201) 297-3107 or Dr. K.V. Rao, (718) 886-4647.

Coffee/Tea and snacks will be available.

######################################################################

Directions: New Jersey turn pike exit 9 to 18 west(North) to route 1 south; 287 to 1 south, 440 south to 287 north to 1 south, GSP to 1 south:
ON ROUTE 1 SOUTH AFTER SEARS IN NEW BRUNSWICK TAKE EXIT TO COLLEGE FARM ROAD. BEAR RIGHT AND AFTER 2/10 of a mile find the auditorium on your right.
ON ROUTE 1 NORTH AFTER ROUTE 130 intersection and J&J personal products exit to college farm road and follow the above directions.

సంగీత జ్ఞానము, భక్తి వినా సన్మార్గము గలదే – త్యాగరాజస్వామి

• 3 LOCATIONS • CALL FOR HOURS

AMERICA INDIA TRADERS INC.
INDIAN GROCERIES

ISELIN HOURS
MON.-FRI. . 3:30-8
SATURDAY . . 11-5
SUNDAY . . . . 11-5

WE CARRY SHAMIANA SWEETS FOR PARTIES!

Sign Of AIT Quality Products

NEWARK
799 SANFORD AVE.
NEWARK, N.J. 07106
(201) 374-7878

NEW YORK
139 DIVISION ST.
OFF CANAL STREET
NEW YORK, N.Y. 10002
(212) 349-6378

ISELIN
1355 OKATREE RD.
ISELIN, N.J. 08830
(201) 283-2142

038450285

# శరత్సమాగమము

- డాక్టర్ బాలాంత్రపు రజనీకాంతరావు గారు - హైదరాబాదు ఆంధ్ర

శ్రావణ భాద్రపదాలలో వర్ష ఋతువు వచ్చి వెళ్ళాక, ఆశ్వయుజ కార్తీక మాసాలలో భారతీయులను చల్లగా ఆశీర్వదించే అందాల ఋతువు శరత్తు. మేఘాలు దూది పింజలలాగా నీరు ఇంక బారి, పక్కలకు వెళ్ళిపోతూంటే వినీలాకాశంలో జరీ చాందినీ లాగా వెన్నెలలు అలుముకునే కాలం! ట్రాపికల్ అనగా మన ఉష్ణ దేశాలలో ఆనందాన్ని కలిగించే ఈ కాలం వసంతం తర్వాత అంతటి అందమూ ఆనందమూ కలిగించే కాలం కనుకనే వేదాల కాలంలోనే - "జీవేమ శరదశ్శతం, నందామ శరదశ్శతం" - అనే నానుడితో (నూరు శరత్తులు బ్రతుకుదాముగాక, నూరు శరత్తులు ఆనందములో గడుపుదుముగాక) అని వేదమంత్రములతో ప్రార్థించేవారు.

కానీ యూరప్, అమెరికాలలోని సమశీతోష్ణ దేశాలలో ఈ ఋతువును ఆటమ్ (AUTUMN) అనే ఫాల్ (FALL) అనే- ఆకురాలు కాలముగా పిలుస్తారు. మన ఆకురాలు కాలం మన దేశములో శీత, వసంతాల మధ్య వస్తుంది.

శరత్ సౌందర్యం భూలోక (భూమండలం) దివోలోకాలకు (ఆకాశం) సర్వత్రా ఒకే విధంగా ప్రమోదకరమై విలసిల్లింది అని మన ఆదికవి నన్నయ భట్టారకుడు మహాభారతంలోని అరణ్యపర్వంలో మూడవ ఆశ్వాసంలోని తన చివరి పద్యాలలో ఒక దానిలో వర్ణించాడు:

"భూసతికిన్ దివంబునకు పొల్పెసగంగ శరత్సమాగమం
బా సకల ప్రమోదకరమై విలసిల్లె మహర్షి మండలో
పాసిత రాజహంస గతి భాసి ప్రసన్న సరస్వతీక మ
బ్జాసన శోభితం బగుచు నబ్జజు యానములో సమానమై!"

ఈ పద్యంలో నన్నయభట్టుగారి ఖగోళ పరిశీలనా ప్రజ్ఞ ప్రస్ఫుటంగా కనబడుతుంది. సంస్కృత భారతంలో దీనికి మూలం లేకపోతే - ఈ ప్రజ్ఞ పూర్తిగా నన్నయ్యగారిదే అని గర్వపడవచ్చు. ఈ పద్యాన్ని అర్థం చేసుకుని మెచ్చుకోగలగాలంటే ఈనాటి మనకు కూడా కొంత ఖగోళ పరిశీలన అవసరం అవుతుంది.

ఉత్తరముఖంగా నిలబడి ధ్రువనక్షత్రాన్ని చూస్తూంటే, దానికీ మన నడినెత్తిపై నుండి ఆకాశాన్ని తాకే లంబరేఖకూ నడుమగా కనబడే సప్తర్షిమండలం - పాశ్చాత్యులు గ్రేట్ బేర్ అనే అర్సామేజర్ (Great Bear or Ursa Major) అని పిలిచే చుక్కల గుంపును ఈ పద్యంలో నన్నయ్యగారు మహర్షిమండలముగా పేర్కొన్నారు.

సప్తర్షిమండలానికీ మళ్ళీ మన నడినెత్తినుండి ఆకాశాన్ని తాకే లంబరేఖకే నడుమగా కనిపించే ఒక చుక్కల గుంపుని పాశ్చాత్యులు హెర్క్యులెస్ అండ్ ది డ్రాగన్ అనే (Hercules and the Dragon), మన ఋషులు శేషశాయి యైన విష్ణువనే వర్ణించారు. ఈ శేషశాయీ సప్తర్షులూ ధ్రువనక్షత్రానికి చుట్టూ సుమారు 40-50° భాగాల దూరంలో విప్పిన గొడుగు అంచున వ్రేలాడే జాలరులాగా పరిభ్రమిస్తుంటా(యి)రు. ఈ శేషశాయి చుక్కల గుంపును ఆయా ఏకాదశులనాడు తూర్పు పడమర ఆకాశాలలో ధ్రువనక్షత్రానికి ఇటూ, అటూ కనబరచే విన్యాసాలను బట్టి రెండేసి నెలలకి వచ్చే ఆయా ఏకాదశులకి ఉత్థానైకాదశి లేక బోధనైకాదశి (శేషశాయి శయనం నుంచి లేచిన ఏకాశి) పరివర్తనైకాదశి (శేషశాయి ప్రక్కలో ఒత్తిగిల్లిన ఏకాశి), శయనైకాదశి (శేషశాయి పూర్తిగా పరుండి, పడమట అస్తమించిన ఏకాశి) - పేరులు పెట్టి, మనదేశంలో ఆర్ష సాంప్రదాయాన్ని పాటించే స్మార్తులూ, వైష్ణవులూ విష్ణువును ఆయా ఏకాశులలో అర్చిస్తారు. వైకుంఠైకాదశి నాడు పూర్తిగా ఆకాశంలోకి విష్ణువు లేచి ఉంటాడు. ఈ యేడు ఉత్థాన లేక బోధనైకాదశి నవంబరు 4వ తేదీన వస్తుంది. అంటే మహావిష్ణువు శేషపాన్పునుండి లేచే శుభదినం ఆరోజన్న మాట!

మరొక భారతీయకవి, కాళిదాసుగారు లేచిన శేషశాయిని గురించి తన మేఘసందేశంలో యక్షుడు ప్రేయసికి పంపిన సందేశంలో ఇలాగ అంటాడు.-

"శాపాంతో మే భుజగశయనా దుత్థితే శార్ఙ్గపాణౌ
శేషాన్ మాసాన్ గమయ చతురో లోచనే మీలయిత్వా"

"శార్ఙ్గపాణి యైన విష్ణువు తన శేషపాన్పుపై ఎప్పుడైతే లేస్తాడో అప్పటితో నా శాపం తీరిపోతుంది. (ఆషాఢ మాసంలో మేఘుడి ద్వారా సందేశం పంపుతున్నాడు కనుక, కార్తీక మాసంలో వచ్చే బోధనైకాదశి లోపున) వచ్చే నాలుగు మాసాలు కళ్ళు మూసుకుంటే అవే వెళ్ళిపోతాయి" అని కాళిదాస మహాకవి యక్షుని చేత ప్రేయసికి సందేశం పంపింపజేస్తాడు. కాళిదాస మహాకవి శ్లోకానికీ నన్నయ్యగారి పద్యానికీ బాంధవ్యం ఉండి కనకనే ఈ వ్యాసంలో కలప వలసి వచ్చింది. అదేమిటంటే,

శేషశాయి యైన మహావిష్ణువు చుక్కల గుంపు నాభిస్థానం నుంచి నాభినాళం లాగ ఒక చుక్కల పంక్తిని చూస్తూ పైకి వెడితే "వేగా" (VEGA) అని పాశ్చాత్యులు, 'అభిజిత్' అని మన ఋషులూ పిలిచే ఒక చతుర్ముఖ నక్షత్రం కనబడుతుంది. అశ్వనీ మొదలైన 27 నక్షత్రాలకూ శ్రవణం ప్రక్కను చేర్చి, అభిజిత్ 28వ నక్షత్రం అని మనవాళ్ళు ఒకప్పుడు వ్యవహరించేవారు. ఈ అభిజిత్తుకు అధిదేవత బ్రహ్మ అని - "నక్షత్రేష్టి" అని మన యాజ్ఞికులు చదివే వేదమంత్రములలో వుంటుంది. అభిజిత్తుకు ప్రక్క "లైరా" (LYRA) అని పాశ్చాత్యులు పిలిచే మన సరస్వతీ, ఆ రెండు చుక్కలకూ దిగువను 'సిగ్నస్' (CYGNUS) అని పాశ్చాత్యులు పిలిచేదీ, మన ఋషులు 'రాజహంస' అని పిలిచిన నార్తరన్ క్రాస్ లేక ప్లస్ (NORTHERN CROSS OR PLUS) లాగ కనబడే చుక్కలూ కనబడతాయి.

నన్నయ భట్టుగారి పద్యం అర్థం చేసుకోవాలంటే దానికి ముందు చెప్పిన చుక్కల గుంపులన్నిటితోటీ పరిచయం అవసరం అన్నమాట. ఇప్పుడు ఆపద్యం అర్థం తెలిసికొందాము.

భూలోకంలోని తపస్వులు ఉపాసించే పరబ్రహ్మస్వరూపమునకు ప్రతీకమైన చిద్రూపమైన రాజహంస ఊర్ధ్వగమనము చేత

(9వ పేజీ చూడండి)

## శరత్సమాగమము – (ఆపేక్షితరువాయి)

ప్రకాశవంతములై - అక్కడి జలాశయములు సరస్వతీకము
లు ప్రసన్నములూ అనగా జలములతో నిండినవియై చల్ల
దనము కలిగించునవి కాగా, ఆ సరస్సులను అబ్జాసన
అనగా పద్మములపై కూర్చుండి యున్న తుమ్మెదలు శోభిం
పజేయగా, – ఆకాశము (లేక దివోలోకము) సప్తర్షిమం
డలము చేత ఉపాసితమగుచుండిన రాజహంస అనే
చుక్కల గుంపు గమనములో ఆపైని ప్రసన్నరాత్రిన సర
స్వతీదేవి తోనూ, ఆమె ప్రక్కన అబ్జాసనుడైన బ్రహ్మ దేవుని
తోను శోభించినదికాగా, అబ్జజు యానములో సమానమై
న అనగా బ్రహ్మదేవుని వాహనమైన హంసలో సమానముగా
శరత్ సమాగమము భూలోకము నుండి ద్యులోకమునకు
ఊర్ధ్వగమనము ద్వారా పైకి వ్యాపించి, (రెండు లోకములందు)
అంతటా ప్రమోదకరమై విలసిల్లినది అని నన్నయ భట్టా
రకుని వర్ణనకు అర్థము. ఇందులో - సప్తర్షిమండలము,
విధాత, సరస్వతీ, రాజహంస అనే చుక్కల గుంపులు, శర
దృతువులో ఉత్తరాకాశమునందు అందాలను, చల్ల
దనమునూ ప్రసరింపజేసే ప్రకృతిసౌందర్య ప్రశంసా
ఖగోళ పరిశీలనాదృష్టి, నన్నయ్యగారి పద్యములో
ప్రకటితములైనందుకు సగర్వముగా ఆంధ్రావళి
ఆనందిస్తారని ఆశిస్తాము.

[illegible]

(మా జ్యోతికి ఏదైనా వ్రాసి యివ్వమని అడిగిన వెంటనే
చక్కటి వ్యాసములను, గేయమును వ్రాసి యిచ్చిన
"రజని" గారికి మా కృతజ్ఞతలు —— కిదాంబి రఘునాథ్)

---

## దీపగీతి – శ్రీ జే. బాపురెడ్డి

అడుగడుగున దిగ్విజయ కా
    హళుల మ్రోత వినిపించెను
బాల బాలికావళి దీ
    పాల వోలె కనిపించెను
స్రుతి రమణీమణియు సత్య
    భామయై విజృంభించెను!
ప్రకృతి కన్యకే కన్నుల
    పండువైన దీపావళి
స్వర్గమునే కాలదన్ను
    సర్వకళా శోభావళి
పులకించిన నాలోపల
    పలికించెను కావ్యావళి!
ఏటేటా క్రొత్త దిశా – నే లోచును దీపావళి
ఏటేటా యీ దివ్వెల – తోట క్రొత్త పూలు పూయు
దీపావళి కాంతి గృహో – ద్దీపకమై వచ్చుగాక!
దీపావళి దీనజనుల – దీవింపగ వచ్చుగాక!
దీపావళి దీపావళి – దివ్యనవ్య దీపావళి!

("బాపురెడ్డి గేయాలు" నుండి సేకరణ. "దీపగీతి నుండి
కొన్ని మాత్రమే. కృతజ్ఞతలతో —— సం॥)

---

FOR THE PROTECTION OF THE GOOD, FOR THE DESTRUCTION OF THE WICKED AND FOR THE ESTABLISHMENT OF RIGHTEOUSNESS, I AM BORN IN EVERY AGE.
— BHAGAVAD GEETA


# You have a friend



## FOR YOUR EVERY BANKING NEED

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

DEPOSIT ACCOUNTS
CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account
INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business
OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.
* OUR SPECIALITY – BANKING BY MAIL *



WITH THE BEST COMPLIMENTS FROM:

V E N K A T A S. G O R T I

ATTORNEY AT LAW

349 East 149th Street

Suite 710

BRONX, NY 10451.

(212) 292-4403

0184S1284

# భార్యా రూపవతీ — శ్రీమతి ఆదూరి సావిత్రి

మా ఆఫీస్‌లో అంతమంది స్టాఫ్ ఉన్నా ఎవరూ నాకంత దగ్గరగా రాలేకపోయారు. బహుశా ఇందులో నా లోపమే ఎక్కువనుకుంటాను.

నాతో కలిపి నలుగురు సెక్షనాఫీసర్లం ఉన్నాము. నా కొలీగ్ వామనరావు నా ఫ్రెండ్. ఇది మా ఇద్దరిమధ్యే ఆగిపోలేదు.

అప్పుడప్పుడు నా భార్య భారతిని తీసుకుని వాళ్ళింటి కెళ్ళేవాడిని. మాకు ఇద్దరు పిల్లలు. బాబు వాళ్ళ అమ్మమ్మ గారింట్లో ఉండి చదువుకుంటున్నాడు. పాప దేవసేన మా దగ్గరుంటుంది.

వామనరావుకింకా పిల్లల్లేరు. అతని భార్య అరుణతో కలిసి దాదాపు ప్రతి సండే మా ఇంటికొచ్చేవాడు. వాళ్ళిద్దరూ కలిసి నడుస్తుంటే తమాషాగా ఉంటుంది. మనుషుల ఆకారాల్నిబట్టి పేర్లు పెట్టే ఆచారం మనకేం లేదు. ఆంజనేయులని పేరు పెట్టుకున్న ప్రతివాడూ కోతిలాగాను. రాజా అని పేరు పెట్టుకున్న వాడు రాజకుమారుడిలాగాను ... జానకమ్మ పేరున్నవాళ్ళంతా జానకంత పవిత్రులుగానూ కూడా ఉండరు. అలాగే వామనరావు పొట్టిగా ఉండడు.

ఆరడుగుల పొడవుతో. పాతేసిన జెండా కొయ్యలాగా వుంటాడు.

అరుణ పొట్టిగా వుంటుంది. అతని నడుం దాకా వస్తుంది నుంచుంటే. అతన్ని చూడాలంటే కళ్ళెత్తి, ఆమెను చూడాలంటే కళ్ళు దించీ చూడాల్సిందే.

చూడటానికి పిట్టలాగే వున్నా అరుణ అఖండురాలు. ఆమెకు మంచి టాకింగ్ పవరుంది. అందరినీ డామినేట్ చేస్తుంటుంది.

తనను డామినేట్ చేసే వాళ్ళెవరన్నా తగిలితే మాత్రం మౌనంగా. అసహనంగా ఉంటుంది. వాళ్ళతో ఫ్రీగా మాట్లాడదు. తన మాటలకు ఎదురు చెప్పని వాళ్ళంటేనే ఆమె కిష్టం.

మా భారతి బాగా అందగత్తె, నెమ్మదస్తురాలు. అయితే, చాలా తెలివైనది. చురుకైనది. పైకి మాత్రం నెమ్మదిగా ప్రవహించే నదిలా ఉంటుంది.

అరుణ మాకంత సన్నిహితంగా ఉండటానికి కారణం, బహుశా భారతి మెతకదనమే కావచ్చు.

నా భార్య అందం గురించీ, తెలివి గురించీ డబ్బా కొట్టే హాబీ నాకు లేకపోవటం కూడా ఇంకో కారణం కావచ్చు. మా ఆఫీస్‌కి రాజారావనే సెక్షనాఫీసర్ స్థానంలో విశ్వమోహన్ అనే యువకుడు విజయనగరంనుంచి బదిలీ అయి వచ్చాడు. అతనికి కొత్తగా పెళ్ళయింది. భార్యది ఈ ఊరే.

మనిషి తెల్లగా, పొడుగ్గా చువ్వలా వుంటాడు. సరదాగా చొరవగా మాట్లాడతాడు డిగ్నిఫైడ్‌గా కనపడతాడు.

అతనెలాగో వామనరావుకన్నా స్వల్ప వ్యవధిలోనే నాకు చేరువయ్యాడు. నే నతన్ని విశ్వం అని పిలుస్తాను. ఒకసార తను నన్ను వాళ్ళింటికి తీసికెళ్ళాడు.

వాళ్ళ మావగారు రాజకీయాలు మాట్లాడటం మొదలెట్టాడంటే ఓ పట్టాన ఇవతలికి రాడు, ఎదురుగా వున్నవాణ్ణి యమా దంచుడు దంచుతాడు.

నాకూ అవంటే పిచ్చి. అందుకని అప్పుడప్పుడాయనదగ్గరకు పోయి గంటల తరబడి హస్కు‌వేసుకూర్చునేవాణ్ణి.

ఓ రోజు విశ్వాన్ని మా యింటికి తీసుకొచ్చి భారతికి పరిచయం చేశాను

"కూర్చోండి. ఎక్కడ మీరుండేది?" అన్నది భారతి.

"మా అత్తగారింట్లో."

భారతి కనుబొమ్మలు ఆసక్తిగా పైకి లేచాయి.

అది చూసి నవ్వుతూ, "మా అత్తవారిదీవూరేనండీ. మా అమ్మాయికంతా కొత్త—వంట చెయ్యటం కూడా రాదు—మాది పెద్ద ఇల్లు—మీరుకూడా ఈ ఇంట్లోనే రెండుగదులు తీసుకుని ఉండండి" అని వాళ్ళు బలవంతం చేశారు. నా భార్య రేణుకకూడా విడిగా ఉండటాని కింట్రెస్ట్ చూపకపోవటంతో— సరే కొన్నాళ్ళిదీ చూద్దామని అక్కడే తిష్టవేసేశాను." అన్నాడతను.

* * * *

ఒకసారి తన భార్య రేణుకను తీసుకొచ్చాడు విశ్వం. "భారతిగారూ.. మా రేణుకకు ఏదీ సరిగ్గా చాతకాదు. కనీసం.. గెస్ట్‌లు వస్తే ఎలా రిసీవ్ చేసుకోవాలో, ఎలా ట్రీట్ చెయ్యాలో కూడా తెలీదు. మీరు అన్నీ నేర్పి ఆమెను మీలా తయారు చెయ్యాలి." అన్నాడతను.

"ముందు మీకు క్లాస్ తీసుకోవాలి— భార్యను పరాయి ఆడదాని ముందు ఏమీ తెలియని దానిగా చిత్రించి తక్కువచేసి మాట్లాడకుండా" అన్నది భారతి.

"చచ్చాం. నేనేదో మంచికిపోతే అది కాస్తా నా పీకకే చుట్టారే!" అంటూ నవ్వాడు విశ్వం.

రేణుక మా అందరితోనూ బాగానే మాట్లాడింది.

క్యారమ్స్ ఆడుతున్నాం. మా ఇద్దరికన్నా భారతి, రేణుక బాగా ఆడుతున్నారు.

"నేను బ్రెయిన్ వాష్‌చేసి మరీ తీసుకొచ్చానీవిడని. మధుగారితో కూడా క్లోజ్‌గా ఉండాలని. పరాయి మగవాణ్ణి చూడగానే గొంగళి పురుగులా ముడుచుకుపోతే వాళ్ళు నవ్వుతారని......" మధ్య మధ్యలో తన భార్య గురించి చెపుతున్నాడు విశ్వం.

విశ్వం తరుచుగా మా ఇంటికొస్తుండేవాడు. భారతంటే అతనికి చచ్చేంత అభిమానం, గౌరవం. ఆమె అంటే ఓ గొప్ప ఇమేజ్.

"నాకు మీలాంటి అక్క ఉంటే...." అనేవాడు.

"ఇప్పుడు మాత్రమేం? అలాగే అనుకోండి" అనేది భారతి.

భారతి ప్రయివేటుగా బి.కాం.కి కడుతోంది.

విశ్వం అకౌంట్సు చెప్పేవాడు.

భారతి కూడా అతనితో క్లోజ్‌గా వుండేది. విశ్వం వరసగా నాలుగైదు రోజులు రాకపోతే ఏదో పోగొట్టుకున్నట్లుగా ఫీలయ్యేది.

ఆడవాళ్ళకి ఓ బలహీనత వుంది. ఎవరైనా మగాడు "నేను నీ తమ్ముడిలాంటి వాణ్ణి" అంటే చాలా వరకు అనుమానాలు, సంకోచాలు వదిలేసి అతనికి దగ్గరవుతారు. అలా అన్న మగాడి మీద వాళ్ళకి గొప్ప కాన్ఫిడెన్స్ ఏర్పడిపోతుందన్నమాట.

వామనరావు అరుణ వచ్చినప్పుడు చాలాసార్లు విశ్వం మా ఇంట్లో కనబడేవాడు వాళ్ళకి. దేవసేనతో ఆడుకుంటూ వుండేవాడు.

విశ్వం మాకు వాళ్ళకన్నా సన్నిహితమవుతున్నాడేమో అనే ఆలోచన వామనరావులో లేకపోయినా ఆ బాధ అరుణలో వున్నట్లు చూచాయగా పసిగట్టాను నేను.

"రేణుకగార్ని మీతో ఎప్పుడూ తీసుకురారేం? మీ రొక్కరే కనిపిస్తారు!" అదోలా అన్నది అరుణ.

"ఆవిడా వస్తూనే వుంటుంది. అయితే నా అంత ఎక్కువగాకాదు. తనకింకా కొత్త. ఆదీకాక మా ఇల్లు దూరం. నేనయితే సైకిలు మీద వచ్చేస్తూ వుంటాను. తను రావాలంటే.... ఉదయం చెపితేనేగానీ సాయంత్రానికి రెడీ అవలేదావిడ" అన్నాడు విశ్వం.

వెళ్ళేటప్పుడు రేణుకను తీసుకుని వాళ్ళింటికి రమ్మని మరీ మరీ చెప్పింది అరుణ విశ్వంతో.

"ఎలాగయినా.. అరుణగారంటే నాకు మంచి అభిప్రాయం ఏర్పడలేదు" అన్నాడు విశ్వం వాళ్ళు వెళ్ళిపోయాక.

"ఛ! ఆవిడ మంచిదేనండీ. వాళ్ళెప్పట్నించో తెలుసు మాకు" అన్నది భారతి.

"సరే మీ నోట్సు తెచ్చుకోండి."

"టీ పెట్టుకొస్తాను"

"ఇప్పుడేగా కాఫీ తాగాం? మీరిలా గంట గంటకీ ఏదో ఒకటి పోస్తుంటే దృష్టి అకౌంట్సు చెప్పటం మీదికన్నా ఈసారేం పోస్తారా అనే దానిమీదే ఎక్కువ పనిచేస్తుంది."

"ఉత్సాహము రావలెనంటే టీ తాగవలెను" అంటూ కప్పు అందించిందామె

"ఉత్సాహమునకు టీయే అవసరము లేదు మీతో మాట్లాడినా వచ్చును."

"ఏడిసినట్లుంది మీ నస. ఆ అకౌంట్సేవో త్వరగా తెముల్చండి పిక్చర్‌కి పోదాం" అన్నాను నేను.

"నాన్నా....ఏం పిక్చరు? అందులో పైటింగుందా? ఎన్నిసార్లు?" అంటూ వచ్చి నన్ను చుట్టేసింది దేవసేన. మేమిద్దరం కబుర్లలో పడిపోయాం.

* * *

"నిన్న మా ఇంటికి అరుణగారు వచ్చారట. ఎంతో ఇదిగా మాట్లాడి, రేణుకను వాళ్ళింటికి తీసికెళ్ళారట మధ్యాహ్నం నుంచీ సాయంత్రం దాకా రేణూ, వాళ్ళింట్లోనే ఉన్నదట! మొత్తానికి ఈ అరుణ గొప్ప కాంప్లికేటెడ్ ఉమన్‌లాగే ఉంది. నేను వాళ్ళ

## వేలాడుతున్న మనిషి

దినం వేలాడుతోంది ఆకాశంలో
దినంతో వేలాడుతున్నాడు మనిషి!
మనిషి
నా పద్యంలోకి వచ్చి ఇరుక్కున్న
ఒక తుపాను
జీవిత అఖాతంలో ఇరుక్కున్న ఒక
సముద్రం నేను
దుకాణాలు కళ్ళు మూసుకున్న
ఆదివారాన్ని కానే కాను ...
ఒరే నీ గిటారు వాద్యం చాలించు
ఆ పచ్చటి సీసాల్లో పడుకుని నిద్రిస్తున్న
ద్రవరూప సూర్యుడ్ని
ఈ గొంతు లోయల్లోకి స్రవించనీ
ఈ క్షణిక పాత్రలోకి జలపాతంలా
దూకనీ
అంతర్లోకాల కాంతి దాహాన్ని తీర్చనీ
నిద్రిస్తున్న ప్రతీకల్ని బింబాల్ని అలంకారాల్ని
మొఱుగుతూ వీథుల్లోకి పరుగెత్తనీ
అప్పుడు—
చీకటి సుడిగుండాలతో నిండిన
ఈ రాత్రి చేతిలోనే ఆ కిటికీ
మారిపోతుంది
గెలక్సీలు నర్తిస్తున్న విశ్వంగా!
కొండలు దిగివస్తాయి వెలయేళ్ళు
కొడవళ్ళు పట్టుకుంటారు పాలేర్లు
అకస్మాత్తుగా కురుస్తాయి ఆకాశాలు
గట్టున ఆరుతున్న గుడ్డల్ని కాలువలు
మోసుకు పోతాయి
పులుస్టాపుల్ని ఢీ కొంటాయి ప్రశ్నలు
పర్వతాల్ని దాటుతాయి ఫైటర్ విమానాలు
కొడవలి నౌక ఎక్కి కోట్లాది నక్షత్రాలు
చేరతాను నేను
ఒక బాలుడ్నయి....

—శేషేంద్ర

"రాజూ! నా పర్సు ఇంట్లో టేబుల్ మీద మర్చిపోయానోయ్" అన్నాడు ఆఫీసు కొచ్చి జేబు చూసుకున్న రంగారావు.

"ఫర్వాలేదులే. మీ ఇంటి పనిమనిషి నమ్మకమైనదేగా." అన్నాడు రాజు.

"అది నిజమే అనుకో. కానీ ఆ పర్సు తీసుకెళ్ళి మా ఆవిడకు ఇచ్చేస్తుందే—" అని బాధపడ్డాడు రంగారావు.

## ఆద్యంతాలు

పక్కపక్క వాటాల్లో ఉంటున్న రాము సోము ఇద్దరూవరండాలో కలుసుకున్నారు.

"క్షమించాలి. మా ఇంట్లో ఫోటో తగిలించడానికి మేకు కొడుతున్నాం. ఆ మోత వల్లం మీకేం ఇబ్బందిలేదుకదా!" అన్నాడు రాము—సంజాయిషీ ఇస్తున్నట్టు.

"అబ్బే. ఆదేం లేదు. ఆ మేకు మాఇంటి గోడదాటి వచ్చింది. దానికి మేం ఫోటో తగిలించుకోవచ్చా—అని అడుగుదామని వచ్చాను నేను" అన్నాడు సోము.

—బద్దిగం అరుణశ్రీ, కరీంనగర్

ద్దర్నీ ఒకరికొకర్ని పరిచయం చెయ్యనేలేదు మరీ అంత అతి చనువు ఇవ్వకుండానే తీసుకునే వాళ్ళంటే నాకు చిరాకు" అన్నాడు విశ్వం.

"ఎందుకు మీ కావిశంటే అంత ఎలర్జీ? ఆమెకేం తోచక మీ ఇంటికొచ్చి వుండొచ్చు. వచ్చిందిగదా అని రేణుకను తీసి కెళ్ళి వుండొచ్చు" ఆరిన బట్టలు చక్కగా మడతలు పెట్టి అల మర్లో పేరుస్తూ అన్నది భారతి.

"మీరు ఇల్లు చాలా నీట్‌గా వుంచుతారు" అభినందనగా అన్నాడతను.

"ఓసంగతి చెప్పనా?"

"చెప్పండి."

"మీరు నా గురించి మీ ఆవిడ దగ్గర బాగా పొగుడుతారు కదూ?"

"పొగడట మేమిటీ? ఉన్నమాటే చెపుతాను. వినైనా నేర్చుకుంటుంది గదా."

"నిజంగా మీ మగాళ్ళు ఉట్టి బుద్ధావతారాలు. ఆడవాళ్ళ గురించి అన్నీ తెలుసనుకునే.... ఏమీ తెలియని అమాయకులు.

పరాయి ఆడదాని గురించి నిజాలే చెప్పినా.... అవి ఆమెను మెచ్చుకునేలా వుంటేమటుకు ఏ భార్యా సహించదు. ఆ చెప్ప టంలో గల అతని ఉద్దేశ్యాన్ని అర్థంచేసుకోటం మానేసి. అతని ఇంట్రెస్టును అంచనా వెయ్యటం మొదలెడుతుంది.

అందుకే.... నా గురించి మీరు రేణుక దగ్గర అస్తమానం పొగడటం ప్రారంభించటంతో ఆమె మనసులో నేనంటే ఒక వ్యతిరేక భావన ఏర్పడి వుంటుంది. అది సహజం కూడా.

అరుణను గురించి మీరేం చెప్పరు. ఆమె సరాసరి వచ్చి మీ భార్యతో పరిచయం చేసుకుంది. రేణూని బాగా పొగిడి. ఆమె ప్రతి చర్యనూ మెచ్చుకుని వుంటుంది అరుణ.

నేనంటే ఉన్న నెగెటివ్ భావన రేణూని ఆటోమేటిగ్గా అరుణ వేపు తోసి వుంటుంది. దాంతో అరుణ ఆమెకు పరమ ఆత్మీయంగా అనిపించి. అంతసేపు వాళ్ళింట్లో ఫ్రీగా గడపగలిగి ఉంటుంది.

రేణు ఇక్కడికి రాగానే "పోదాం.... పోదాం" అనటానికి కారణం ఇక్కడికి రావటానికి విముఖత చూపటం. ఇదంతా అసంకల్పితంగా మీరు కల్పించిన దూరమే.

తన భర్త అభిమానించే ఏ ఆడదాన్నయినా భార్య శత్రువు లాగే భావిస్తుంది. పైకి చెప్పకపోయినా .... మనసు పొరల్లో ఈ భావన నిక్షిప్తమయే ఉంటుంది.

"మీరు నాగురించి రేణుకదగ్గరమాట్లాడటం మానెయ్యండి" సలహా ఇస్తున్నట్లుగా అన్నది భారతి.

* * *

విశ్వం కోరిక మీద భారతిని తీసుకుని వాళ్ళింటి కెళ్ళాను. ఆడవాళ్ళంతా వంటింట్లో కూర్చున్నారు.

నేను మామూలుగా విశ్వం మావగారితో చర్చలు కొన సాగిస్తూ కూర్చున్నాను.

ఇంటికొచ్చేటప్పుడు భారతెందుకో ముభావంగా ఉంది. ఇంటికిరాగానే రెండు చేతులూ జోడించి "రామచంద్ర ప్రభో...." అంటోంది.

"వాడెవడు మధ్యలో? నేను మధుసూధన ప్రభువనను కుంటాను?" కాస్త హాస్యాన్ని ఒలికించాను.

"మీ జోకు తగలడ్డట్టే ఉంది. నవ్వాలనిపించటంలేదు. నాలుగు వాయించాలనిపిస్తోంది."

ఎందుకయినా మంచిదని దూరంగా జరుగుతూ "ఏమ యింది?" అన్నాను.

"రేణూ వాళ్ళమ్మ. నాయనమ్మా కలిసి నన్ను తినేశారు. ఫుల్‌స్టాప్ లేకుంటే పీడా పోయింది. కనీసం కామా అన్నా లేదు! అక్కడున్న అరగంటలో అరవై ఆరు సార్లన్నా అరుణను పొగిడి.. ఆ ముచ్చట్లే చెప్పి బోరెత్తించేశారు.........."

"ఐసీ! అదా నీ జెలసీ?"

"జెలసీయా నా బొందా! ఏ టాపిక్ తీసుకున్నా అంతే ఆ మాట్లాడటానికో తీరు తెన్నూ లేదు. మీదపడి బాదేసినట్లే. ఎదుటివాళ్ళు వింటున్నారా, లేదా అనయినా చూసుకోకుండా పనక ఛస్తారా అన్నంత ధీమాతో ఒకరికన్నా ఒకరు ముందు చెప్పాలనే తాపత్రయంతో ఇద్దరూ ఒకేసారి యుగళగీతంలా మాట్లాడేస్తూ అబ్బ! ఊపిరి తిప్పుకోలేకపోయాను" అంటూ మంచం మీద కూలబడింది భారతి "దేవసేనా" అని.

"ఏంటమ్మా అమృతాంజనం ఇవ్వనా?" అన్నదది ఫక్కున నవ్వాం ఇద్దరం.


(212) 565-6516

OPEN 7 DAYS

**ALI APPLIANCES, INC.**

T.V.'S • MAJOR APPLIANCES ETC.
(110-220 VOLTS)
RETAIL • WHOLESALE • EXPORT
MAIL ORDER

35-62 73RD ST.
JACKSON HEIGHTS, NY 11372

01845 1284



**Happy New Year Compliments of**

**Burra International, Inc.**

**Investment • Marketing • Consulting**

**7 West 18 Street**
**New York, NY. 10011**

02845 0185



CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 212-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE
VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

## భార్య రూపవతి

చెప్పొద్దూ దాని అవగాహనకి నాక్కాస్త గర్వం కూడా కలిగింది.

కాలర్ పైకి ఎత్తబోయి ...అమృతాంజనం నుదుటికి ఎడా పెడా పట్టిస్తూ కళ్ళు మూసుకున్న భారతిని చూసి కిక్కురుమన కుండా పడుకున్నాను.

* * *

"వామనమూర్తి ఉన్నాడాండీ?" టీపాయ్ మీద పేపరందు కుని కుర్చీలో కూర్చుంటూ అడిగాను.

"స్నానం చేస్తున్నారు. చెపుతానుండండి మీ రొచ్చారని." అంటూ లోపలికెళ్ళింది అరుణ.

పేపర్లో హెడ్‌లైన్స్ చూస్తున్నాను....

"ఏం గురూ.ఏంటి సంగతులు" లుంగీ కట్టుకుంటూ కళ్ళొగ రేశాడు వామనమూర్తి

"ఏం లేదోయ్ విశ్వం ఇంటికెడుతూ ఓమాటు తొంగిచూసి పోదామనొచ్చాను."

"నేనో మాట చెపుతాను.ఏమీ అనుకోనని మాటివ్వాలి" చెయ్యి చాపి సీరియస్‌గా అన్నాడతను.

"సంగతేమిటో చెప్పకుండానే మాటిచ్చెయ్యమని డిమాండ్ చెయ్యటం దారుణం." చాపిన చెయ్యివంక చూస్తూ అన్నాను నేను.

"నువ్వు....నువ్వు విశ్వం ఇంటికెళ్ళకు." నెర్వస్‌గా మొహం తుడుచుకుంటూ అన్నాడతను.

"వ్హాట్! ఎందుకని?"

"చెప్పితీరాలా?"

"సస్పెన్స్ అనేది మరీ ఇంత లాగుడుగా ఉంటే బాగోదు".

"ఖర్మ! నువ్వు ఏ విషయాన్నీ సీరియస్‌గా తీసుకోవు. నీతో ఇదే వచ్చిన చిక్కు! నువ్వు వెళ్ళకు. అంతే. ఇంక నేనేం చెప్పలేను. నామీద గౌరవముంటే వెళ్ళకు."

"కారణం చెప్పకుండా నువ్వీపని చెయ్యొద్దు అంటే.... తప్పకుండా దాన్ని చేసి తీరేవాడే మానవుడు"

"మధూ....

"యస్!"

అంతదాకా ఎలాగో ఓపిక పట్టిన అరుణ ఇహ ఆగలేక పోయింది.

"ఏమిటండీ అలా నానుస్తారు? చెప్పకపోతే ఎలా తెలు స్తుంది? అది కాదన్నయ్యా! విశ్వమోహన్‌కి భారతికీ ఏదో అక్రమ సంబంధముంది అనుకుంటున్నారట...."

"ఎవరా ఇడియట్స్?" అరుణను మధ్యలోనే ఆపుతూ ఎర్రబడ్డ ముఖంతో అన్నాను.

విషయం ఇదీ అని కనీసం నేను ఊహించనుకూడా లేదు...

"ఎవరో అయితే ఇంక గొడవెందుకు?రేణుకా. ఆమె తల్లీ. నాయనమ్మా. వాళ్ళు ముగ్గురూ కలిసి నిన్న విశ్వంమీద పెద్ద ఎత్తున యుద్ధం చేశార్ట అతను అలిగి నిన్నటిన్నుంచీ ఆ ఇంట్లో పచ్చి మంచినీళ్ళు కూడా ముట్టటం లేదట ఈ టెన్షన్‌లో మీ రెడితే వాళ్ళేదో అంటారు అనవసరంగా గొడవవుతుంద"అన్నది అరుణ.

"మీ కెవరు చెప్పారీ సంగతులు? విశ్వమా?"

"కాదు. వాళ్ళే చెప్పారు."

"వాళ్ళు మీకెలా కలిశారు?"

"నిన్న మా ఇంటి కొచ్చారు "

"ఐసీ! అక్కడ తగాదా జరిగిన వెంటనే వాళ్ళు అర్జం టుగా మీ దగ్గర కొచ్చేశారన్నమాట ! ఆ సమయంలో వాళ్ళంద రికీ అంత ఆత్మీయంగా మీరే గుర్తు రావటం ఆశ్చర్యంగా ఉంది కదూ ?"

అప్పటికి ఆమెను నే నెటు లాక్కెడుతున్నానో అర్థ మయింది అరుణకు. వామనరావు కూడా ఆమెను అనుమానంగా చూశాడు.

